# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శుక్రవారం - 24- ఏప్రిల్ 2026 | సంపుటి : 3 | సంచిక : 326 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in





## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం చర్చలకు పిలుపు



- సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథం
- సమ్మె విరమించాలని కార్మికులకు మంత్రివర్గ విజ్ఞప్తి
- శుక్రవారం చర్చలకు మంత్రుల బృందం సిద్ధం
- పలు కీలక అంశాలపై విస్తృత చర్చలు, నిర్ణయాలు
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం కీలకంగా స్పందించింది. సమ్మెను విరమించి చర్చలకు రావాలని మంత్రివర్గం కార్మికులకు విజ్ఞప్తి చేసింది. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సానుకూల దృక్పథంతో ఉందని స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ మిగతా 2లో

# ఆర్టీసీ సమ్మె ఉద్రిక్తం




- కార్మికుడి ఆత్మహత్యాయత్నం కలకలం
- నర్సంపేట డిపోలో విషాద ఘటన
- విలీన హామీపై కార్మికుల ఆవేదన తీవ్రం
- ప్రభుత్వం స్పందనపై ప్రశ్నలు



**వరంగల్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె రోజురోజుకీ ఉద్రిక్తతకు దారితీస్తోంది. రెండవ రోజుకు చేరుకున్న ఈ సమ్మె నేపథ్యంలో పలుచోట్ల నిరసనలు ఉధృతమవుతున్నాయి. ఇదే సమయంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన ఆత్మహత్యాయత్నం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ బస్టాండ్ ఎదుట తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. అక్కడ ఉన్న సహచర ఉద్యోగులు, స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే అతనికి తీవ్రమైన కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. ఈ దృశ్యాలు అక్కడి వారిని కదిలించాయి.

ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పెరుగుతున్న నిరాశ, అసంతృప్తి ఈ ఘటన ద్వారా బయటపడిందని సహచరులు చెబుతున్నారు. సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో తమ డిమాండ్లపై స్పష్టత లేకపోవడం కార్మికుల్లో ఆందోళనను మరింత పెంచుతోంది. తీవ్రంగా గాయపడిన శంకర్ గౌడ్‌ను వెంటనే వరంగల్‌లోని ఆసుపత్రికి తరలించి మిగతా 2లో



# చెరువులతో పాటు ఎస్‌టీపీలు సిద్ధం కావాలి

- హైడ్రా కమిషనర్ ఆదేశాలు
- ఇబ్రహీం బాగ్ చెరువు పనులపై ప్రత్యక్ష పరిశీలన
- పునరుద్ధరణలో రాజీ లేకుండా శాస్త్రీయ విధానాలు అనుసరణ
- మురుగు నీటి ప్రవాహ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక




**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** చెరువుల పునరుద్ధరణతో పాటు మురుగు నీటి శుద్ధి కేంద్రాలు సమయానికి సిద్ధంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ మండలం ఇబ్రహీం బాగ్ చెరువును ఆయన సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. చెరువుల పునరుద్ధరణ భారీ వ్యయంతో జరుగుతున్నందున, పనులు పూర్తయ్యే సమయానికి ఎస్‌టీపీలు కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. లేకపోతే మళ్లీ మురుగు నీరు చేరి చెరువులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 56 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న శుద్ధి కేంద్రాల పనులను వేగవంతం చేయాలని జల మండలి అధికారులకు సూచించారు. చెరువులో పూడిక పూర్తిగా తొలగించాలని, అలా చేయడం మిగతా 2లో

# మ్యూల్ ఖాతాలపై కఠిన చర్యలు

- బ్యాంకులకు హెచ్చరిక
- సమన్వయ సమావేశంలో కీలక నిర్ణయాలు
- గ్రాహక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- 'శూన్య మ్యూల్ ఖాతాలు' లక్ష్యంగా పని చేయాలని పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు): మ్యూల్ ఖాతాల నియంత్రణపై కీలక సమన్వయ సమావేశాన్ని నిర్వహించినట్లు పోలీసు ఉన్నతాధికారి సజ్జనార్ తెలిపారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారతీయ రిజర్వు బ్యాంకు ప్రాంతీయ సంచాలకుడు చిన్మయ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులకు చెందిన సుమారు 75 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఉన్న సవాళ్లు, సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.

బ్యాంకు అధికారులు కేవలం ఖాతాల ప్రారంభ లక్ష్యాలపై మాత్రమే దృష్టి పెట్టకుండా, గ్రాహకుల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. ఒక్క గ్రాహకుడు కూడా సైబర్ నేరాలకు బలికాకుండా చూడటమే ప్రధాన మిగతా 2లో

# హైదరాబాద్‌లో భారీ కల్తీ టీ పౌడర్ దందా బట్టబయలు

- 4 టన్నుల కల్తీ పదార్థాల స్వాధీనం
- హెచ్-ఫాస్ట్ ప్రత్యేక ఆపరేషన్‌లో 10 మంది అరెస్ట్
- ఇటీవల మటన్ కల్తీ కేసుల తర్వాత మరో షాక్



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** హైదరాబాద్‌లో మరో భారీ కల్తీ దందా బయటపడింది. హెచ్‌ఫాస్ట్ పోలీసుల గోప్య ఆపరేషన్‌లో సుమారు 4 టన్నుల కల్తీ టీ పౌడర్‌కు మిగతా 2లో




# తెలంగాణను ప్రపంచ ఇంజినీరింగ్ కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- సిద్దిపేటలో నూతన తయారీ కేంద్ర ప్రారంభం
- ఉన్నత నైపుణ్య ఉద్యోగాలకు అవకాశాలు
- తెలంగాణలో తయారీ"కి గ్లోబల్ గుర్తింపు లక్ష్యం
- మంత్రి శ్రీధర్ బాబు

**సిద్దిపేట, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణను ప్రపంచ స్థాయి ఇంజినీరింగ్ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి, ఆధునిక తయారీ రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో మిగతా 5లో

# తెలంగాణలో మారిన వాతావరణం: వర్ష సూచనలు

- పలు జిల్లాల్లో ఉరుములు, గాలులతో వర్షం అవకాశం
- మేఘాల ప్రభావంతో ఒక్కసారిగా మారిన పరిస్థితి
- రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుదల సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండలు మండిపోగా, అనంతరం ఆకాశం మేఘావృతమైంది. వేడి తీవ్రతతో ఉక్కపోత అనుభవిస్తున్న ప్రజలకు ఈ మార్పు కొంత ఉపశమనం కలిగించేలా కనిపిస్తోంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌తో పాటు కామారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రానున్న రెండు నుంచి మూడు గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం చర్చలకు పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కార్మిక సంఘాల ప్రతినిధులతో శుక్రవారం చర్చలు జరపాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందం ఈ చర్చలను నిర్వహించనుంది. చర్చల ద్వారా కార్మికుల డిమాండ్లను సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైన పరిష్కారాలను అమలు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. కార్మికులు కూడా సంయమనం పాటిస్తూ చర్చలకు సహకరించాలని కోరారు.




ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి న్యాయ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును మంత్రివర్గం సమీక్షించింది. కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని హైకోర్టు అభిప్రాయపడినట్లు అడ్వకేట్ జనరల్ వివరించారు. ఈ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించిన రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని నిర్ణయించారు. ప్రజాప్రతినిధుల జీతాల్లో 50 శాతం కోత విధించి ఆ నిధులను వినియోగించాలన్న ప్రతిపాదనకు మంత్రులు సమ్మతి తెలిపారు.

అదేవిధంగా ఆర్థిక వనరుల సమీకరణ కోసం ప్రత్యేక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ సంఘాలతో చర్చలు జరిపి త్వరితగతిన పరిష్కారం సాధించాలని నిర్ణయించారు. ప్రజలపై అదనపు భారం లేకుండా పరిష్కార మార్గాలు కనుగొనాలని మంత్రివర్గం స్పష్టం చేసింది.

మరోవైపు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి క్రీడా మైదానాన్ని ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేయాలని మంత్రివర్గం ఆమోదించింది. 76 ఎకరాల్లో 64 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలతో 21 రకాల క్రీడలకు అనువైన వసతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇది క్రీడారంగ అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. మంథని నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. అలాగే మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాల్లో సమగ్ర జల వ్యవసాయ పార్క్ ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంలో ఆత్మహానికర చర్యలకు పాల్పడకుండా తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వం పూర్తిగా సానుకూల దృక్పథంతో ఉందని, చర్చల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పునరుద్ఘాటించారు. మొత్తానికి, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రంలో కొనసాగుతున్న సమస్యలకు పరిష్కారం దిశగా కీలకంగా మారనున్నాయి. కార్మికులు-ప్రభుత్వం మధ్య చర్చలు సఫలమవుతాయా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఆర్టీసీ సమ్మెపై కేబినెట్‌లో కీలక చర్చలు

- వేతన సవరణ విలీనం అంశాలపై దృష్టి
- 32 డిమాండ్లలో 29పై సానుకూల సంకేతాలు
- వేతన సవరణ, విలీనం అంశాలపై దృష్టి
- సమ్మె విరమణకు మంత్రుల కమిటీ ఏర్పాటు అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్రత సచివాలయాన్ని తాకడంతో ప్రభుత్వం వేగంగా స్పందించింది. పరిస్థితులను సమీక్షించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో భేటీ అయ్యి తాజా పరిణామాలపై చర్చించారు. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో ఇప్పటికే 29 అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. మిగిలిన కీలక అంశాలపై కూడా పరిష్కారం



దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

ప్రధానంగా వేతన సవరణ, పెండింగ్ బకాయిల చెల్లింపు, సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి అంశాలు ప్రస్తుతం చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ఉన్నతాధికారుల కమిటీ సమర్పించిన ప్రాథమిక నివేదికను నేడు కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం అనంతరం సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక మంత్రుల కమిటీని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఈ కమిటీ కార్మిక సంఘాలతో నేరుగా చర్చలు జరిపి సమ్మెను ముగించే దిశగా చర్యలు చేపడుతుంది.

ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు సమ్మెకు పరిష్కారం చూపే దిశగా కీలకంగా మారనున్నాయి. కార్మికుల ఆందోళనలకు ముగింపు పలికేలా చర్చలు జరగనున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం వేగంగా స్పందించడం వల్ల సమ్మెకు త్వరలోనే పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. కార్మికులు, ప్రభుత్వం మధ్య చర్చలు సఫలమవుతాయా అన్నది ఆసక్తికరంగా మారింది.



# రోడ్లే మాయం.. అక్రమ నిర్మాణాలతో 7వ వార్డు వాసులకు నరకయాతన

- పన్నుల వసూళ్లలో చురుకుదనం... సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

**జమ్మికుంట టౌన్ ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డులో అక్రమ నిర్మాణాలు విస్తరించి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రహదారులను ఆక్రమిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో కాలనీల్లో రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. ఒకప్పుడు సౌకర్యంగా ఉన్న వీధులు ఇప్పుడు కుచించుకుపోయి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, ఆటోలు సైతం లోపలికి చేరలేని పరిస్థితి ఏర్పడింది. స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఎవరైనా మరణించిన సందర్భంలో వైకుంఠ రథం కూడా కాలనీలోకి రాలేని దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితి ప్రజలలో భయాందోళనలు కలిగిస్తోంది.

పన్నుల వసూళ్లలోనే ఉత్సాహం... చర్యల్లో నిష్క్రియత

మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లలో చూపుతున్న చురుకుదనం, అక్రమ నిర్మాణాల తొలగింపులో కనిపించడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. పన్నులు వంద శాతం వసూలు చేస్తున్నప్పటికీ, రహదారుల ఆక్రమణలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిపై కాలనీల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రాణ భద్రతకు ముప్పుగా మారిన ఆక్రమణలను తక్షణమే తొలగించి, రాకపోకలకు మార్గం సుగమం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మె ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ ప్రత్యేక చికిత్స అందిస్తున్నారని సమాచారం. కుటుంబ సభ్యులు, సహచరులు ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె ప్రభావం క్రమంగా పెరుగుతోంది. అనేక డిపోల వద్ద ఉద్యోగులు నిరసనలు చేపడుతూ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. రవాణా సేవలు కొంత మేరకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటనతో ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం సమగ్ర



చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కార్మికుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శాంతియుత పరిష్కారం సాధించాలని అన్ని వర్గాలు కోరుతున్నాయి.

# చెరువులతో పాటు ఎస్‌టీపీలు సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వల్ల దుర్గంధం తగ్గి భూగర్భ జలాలు పెరుగుతాయని కమిషనర్ తెలిపారు. ఎస్‌టీపీ నుంచి వచ్చే నీటిని ముందుగా సెడిమెంటేషన్ కుంటలోకి తరలించి, తర్వాత ప్రధాన చెరువులోకి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దాదాపు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు పరిధిలోని ఆక్రమణలను ఇప్పటికే తొలగించినట్లు అధికారులు తెలిపారు. చెరువు అభివృద్ధిలో శాస్త్రీయ విధానాలు పాటిస్తూ ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లను సమర్థంగా నిర్మించాలని కమిషనర్ ఆదేశించారు. వరద నీరు చెరువులోకి చేరేలా, మురుగు నీరు బయటకు వెళ్లేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

చెరువు చుట్టూ పాదచారుల మార్గాలు ఏర్పాటు చేసి, అన్ని వయసుల వారు సేదతీరేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. చెరువు నిండిన తర్వాత నీరు మూసీ నదిలోకి వెళ్లే విధంగా ప్రవాహాన్ని నియంత్రించాలన్నారు. ఈ సందర్భంగా కొండాపూర్‌లో అభివృద్ధి చేసిన కుడికుంట చెరువును కూడా కమిషనర్ సందర్శించారు. చెరువు పరిధిలోని భూములను రక్షించి పార్కుల అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు వచ్చాయి. దీనిపై త్వరలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.



చెరువుల పునరుద్ధరణలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితేనే దీర్ఘకాల ప్రయోజనాలు సాధ్యమవుతాయని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో భారీ కల్తీ టీ పౌడర్ దందా బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పదార్థాలను అధికారులు గుర్తించారు. వాడిన టీ పౌడర్‌ను తిరిగి రంగులు కలిపి విక్రయిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విధంగా తయారుచేసిన టీని కొన్ని టీ దుకాణాల్లో వినియోగిస్తున్నట్లు విచారణలో బయటపడింది.

ఈ ఆపరేషన్‌లో 10 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా కల్తీ పదార్థాలు, తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

హెచ్‌ఫాస్ట్ ఏర్పడిన తర్వాత నగరంలో కల్తీ దందాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవలే 14 టన్నుల కల్తీ మాంసం కేసు బయటపడిన నేపథ్యంలో ఈ ఘటన మరింత కలకలం రేపుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మొత్తానికి, హైదరాబాద్‌లో వరుసగా వెలుగు చూస్తున్న కల్తీ దందాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.




# మ్యూల్ ఖాతాలపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న మ్యూల్ ఖాతాలను పూర్తిగా అరికట్టేందుకు 'సురక్షిత గ్రాహక సవాలు'ను ప్రతి బ్యాంకు స్వీకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి శాఖ 'శూన్య మ్యూల్ ఖాతాలు' లక్ష్యంగా పని చేయాలని ఆదేశించారు.

అలాగే, ఏ బ్యాంకు శాఖలోనూ సైబర్ బాధితులు ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ సైబర్ నేర నివేదిక వేదికలో నమోదయ్యే ఫిర్యాదుల ఆధారంగా శాఖల పనితీరును అంచనా వేయాలని సూచించారు. బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతను పెంపొందించేందుకు ఈ సమావేశం కీలకంగా మారింది. మ్యూల్ ఖాతాల నియంత్రణ ద్వారా సైబర్ నేరాలను తగ్గించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.



# తెలంగాణలో మారిన వాతావరణం: వర్ష సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఉరుములతో కూడిన వర్షాలతో పాటు గంటకు సుమారు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రంలో ద్రోణి ప్రభావంతో పాటు క్యుములోనింబస్ మేఘాల ఏర్పాటుతో ఈ వాతావరణ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ మేఘాలు సాధారణంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలకు కారణమవుతాయని పేర్కొన్నారు. శుక్రవారం కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షపాతం ఉండొచ్చని తెలిపారు. రైతులు, ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అయితే వర్షాలతో పాటు ఉష్ణోగ్రతల్లో కూడా మార్పులు ఉండనున్నాయి. రానున్న మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో వేడి, వర్షం కలగలిపిన పరిస్థితులు కొనసాగవచ్చని అంచనా. తెలంగాణలో మారుతున్న వాతావరణ పరిస్థితులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. ఒక్కసారిగా మారే వాతావరణానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## జీతం ఇవ్వడం లేదని వాటర్ మెన్ యాదగిరి ఆవేదన- కార్యదర్శి భిన్న వివరణ

**వేలేరు, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):**




వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్ మెన్‌గా పని చేస్తున్న యాదగిరి, తనకు 14 నెలలుగా జీతం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన తండ్రి గత 8 సంవత్సరాలుగా ఇదే బాధ్యతలు నిర్వహించగా, ఆయన ఆరోగ్యం బాగాలేక పోవడంతో గత రెండు సంవత్సరాలుగా తానే విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపాడు. అయినప్పటికీ గ్రామ సర్పంచ్, అధికారులు జీతం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు.
జీతం అందక కుటుంబ పో జీతం ఇవ్వడం లేదని వాటర్ మెన్ యాదగిరి ఆవేదన కార్యదర్శి భిన్న వివరణ షణ కష్టమైందని, తనకు రావాల్సిన మొత్తం చెల్లించి న్యాయం చేయాలని యాదగిరి కోరాడు.ఇదిలా ఉండగా, ఈ విషయంపై వివరణ కోరగా గుండ్లసాగర్ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ, గత నెలలోనే యాదగిరికి చెక్కు ద్వారా జీతం చెల్లించినట్లు తెలిపారు. యాదగిరి విధులకు హాజరు కావడం లేదని, పలుమార్లు పిలిచినా రానని చెప్పినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



## వనపర్తిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి

**వనపర్తి,ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):**

కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు భగీరథ మహర్షి అని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కొనియాడారు.గురువారం భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని వనపర్తిలోని భగీరథ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐడీఓసీ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లోనూ పాల్గొని మరలా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ..కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధించే వారిని భగీరథునితో పోలుస్తారని తెలిపారు. కఠోర శ్రమతో ఏ లక్ష్యాన్నైనా సాధించగలిగితే దానిని భగీరథ ప్రయత్నం గా పేర్కొంటారని అన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ, భగీరథ మహర్షి పరోపకారం, సహనం, దీక్షకు ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నైనా లెక్కచేయకుండా లక్ష్యాన్ని చేరుకున్న మహాజ్ఞాని అని వివరించారు.జయంతి సందర్భంగా సగర సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ కూడా మాట్లాడుతూ, భగీరథ మహర్షి చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రుడు సాగర్, కోశాధికారి గుంటి సత్యం సాగర్, మురళి సాగర్ (19వ వార్డ్ కౌన్సిలర్), పల్లె సత్యనారాయణ సాగర్, పెద్ద నాగులు సాగర్, విష్ణు సాగర్, ఆర్కే రవి సాగర్ తదితరులు, ప్రజా సంఘాల నాయకులు, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పామిరెడ్డిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెద్దమందడి,ఏప్రిల్23(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ వ్యవసాయ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతులు తమ పంటను ధైర్యంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం, ఉప సర్పంచ్ రాములమ్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి, వార్డు సభ్యులు కృష్ణ, సొసైటీ స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ అలీ, సీఈఓ జగదీష్, సుధాకర్ మరియు

# గ్రీన్ క్యాంపస్ లక్ష్యంగా చర్యలు

- భూమి వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం.
- ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది, విద్యార్థులు.

**సత్తుపల్లి, ఏప్రిల్ 23(తెలంగాణ ముచ్చట్లు):**






మండల పరిధిలోని బి.గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో భూమి వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం, క్యాంపస్ శుభ్రత, జీరో ప్లాస్టిక్ డ్రైవ్, వ్యర్థాల నిర్వహణ, సుస్థిరత ప్రతిజ్ఞ, గ్రీన్ క్యాంపస్ మరియు కమ్యూనిటీ అవుట్రీచ్ కార్యక్రమాల ద్వారా పర్యావరణ అవగాహనతో పాటు విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్, రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సహకారంతో ఏప్రిల్ 22 నుండి 29 వరకు భూమి వారం సందర్భంగా భారత్ సస్టెనబిలిటీ మిషన్2026 కింద పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించేందుకు భారత్ సస్టైనబిలిటీ క్యాంపస్ మిషన్2026 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెట్ల పెంపకం, ప్లాస్టిక్ రహిత ప్రచారాలు, వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పచ్చని, పరిశుభ్రమైన క్యాంపస్ నిర్మాణంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా పాల్గొని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. షేక్ మీరాసాహెబ్, వివిధ ఇంజనీరింగ్ శాఖల విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బలుసుపాటి సీతారాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థుల అద్భుత ప్రతిభ

- సత్తుపల్లి విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు.

**సత్తుపల్లి, ఏప్రిల్ 23(తెలంగాణ ముచ్చట్లు):**

పట్టణంలోనీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్తుపల్లి విద్యార్థులు జాతీయ ఒలింపియాడ్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. హెచ్. ఝాన్సీ శ్రీ (గ్రేడ్-1) ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించగా, టి. దీక్షిత (గ్రేడ్-1) 5వ ర్యాంక్, ఆర్. యోగిత లక్ష్మి 3వ ర్యాంక్, పి. శ్రీనిధి (8వ తరగతి) 4వ ర్యాంక్‌లను సాధించారు. సీఎన్‌ఏపీఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఎస్ఎస్ఓ, ఎన్ టి ఈఎక్స్ పరీక్షల్లో ఈ విద్యార్థులు క్యాంపస్ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు 1, 2, 3, 4 ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. హైదరాబాదులోని రవీంద్రభారతి వేదికపై జరిగిన కార్యక్రమంలో సీఎన్‌ఏపీఎస్ ప్రతినిధులు, తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గోల్డ్ మెడల్స్, బహుమతులు అందజేసి సన్మానించారు. మొదటి స్థానం సాధించిన హెచ్. ఝాన్సీ శ్రీకి ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో ఖమ్మం జోన్‌కు చెందిన ఏజీఎం, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## కార్మికుల కన్నీళ్లు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అమానుషం

**–ఎల్కతుర్తి మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 23( తెలంగాణ ముచ్చట్లు):**

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఒక డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. "కార్మికుల కన్నీళ్లు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అమానుషం" అంటూ ఆయన ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
స్థానికంగా మీడియాతో మాట్లాడిన ఆయన, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు రోజురోజుకు పెరుగుతున్న ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తగిన జీతాలు లేకపోవడం, అధిక పని గంటలు, విశ్రాంతి లేకుండా విధులు నిర్వహించడం వల్ల కార్మికులు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారని తెలిపారు.
"వాహనాల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉంది. సరైన ఫిట్‌నెస్ లేని బస్సులను కూడా రోడ్లపై నడపమని ఒత్తిడి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగినా బాధ్యత డ్రైవర్‌పైనే మోపుతున్నారు. ఇది పూర్తిగా అన్యాయం" అని ఆయన మండిపడ్డారు.
ఈ ఘటనకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి, కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు.
గాయపడిన డ్రైవర్‌కు తక్షణమే మెరుగైన వైద్యం అందించి, చికిత్స ఖర్చులను ప్రభుత్వం భరించాలని, అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన వేతన సవరణలు, బకాయిల చెల్లింపులు, పని గంటల నియంత్రణ, ఉద్యోగ భద్రత వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ తరఫున పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఆర్టీసీ కార్మికుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## మోజర్ల–మద్దిగట్ల పాఠశాలలో ఉత్తీర్ణత పత్రాల పంపిణీ

**పెద్దమందడి,ఏప్రిల్23(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్ల-మద్దిగట్ల పాఠశాలలో గురువారం విద్యార్థుల వార్షిక ఉత్తీర్ణత పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మోజర్ల గ్రామ సర్పంచ్ కె. చంద్రశేఖర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా 6, 7, 8, 9 తరగతుల్లో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు.సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుపై పోటీ తత్వం ఉండాలని, క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్‌గా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు ,ఉపాధ్యాయ బృందం, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు డి రమేష్ యాదవ్, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గురుకుల, సైనిక్ పాఠశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**పెద్దమందడి,ఏప్రిల్23(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల మరియు సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించేందుకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బత్తుల చెన్నకేశవులు, సురేందర్, భాస్కర్ రావు, శాంతన్న హాజరై విద్యార్థులకు శాలువాలు కప్పి, మిఠాయిలు పంపిణీ చేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కోచింగ్ లేకుండానే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ విద్యార్థులు సాధించిన విజయం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధాన ఉపాధ్యాయుడు గోవర్ధన్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు.అలాగే గ్రామ సర్పంచ్ గంగరవి, వార్డు సభ్యులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## స్విమ్మింగ్ పూల్‌లో మునిగి యువకుడు మృతి

**వేలేరు, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):**

వేలేరు మండలం పీచర గ్రామానికి చెందిన గ్యారంపెల్లి వినయ్ (25) హైదరాబాద్‌లో విషాదకరంగా బుధవారం మృతి చెందాడు. వివరాల ప్రకారం, వినయ్ హైదరాబాద్‌లో నివసిస్తూ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లిన వినయ్ ప్రమాదవశాత్తు మునిగి మరణించినట్లు సమాచారం.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు,



బంధువులు దుఃఖసంద్రంలో మునిగిపోయారు. వినయ్ మృతి పట్ల స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## సృజనాత్మకతకు చిరునామాగా నిలిచిన విజ్ఞాన్ విద్యాలయం

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో 31వ వార్షికోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభను ప్రతిబింబించే విధంగా అద్భుతంగా సాగాయి.

విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రదర్శనలోనూ వారి సృజనాత్మకత, కృషి స్పష్టంగా కనిపించింది. చిన్నారుల అమాయక నటన, పెద్ద విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఐ పులి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక రంగాల్లోనూ చురుకుగా పాల్గొనడం ఎంతో అవసరమని సూచించారు. బాల్యంలోనే ప్రతిభను వెలికి తీయడం భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ మొబైల్ ఫోన్లకు దూరంగా



ఉండి ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసి ప్రోత్సహించింది. ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు.

డ్యాన్స్ మాస్టర్ నవీన్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు ఇవ్వగా, మొత్తం కార్యక్రమం పండుగ వాతావరణంలో ఆనందోత్సాహాలతో సాగింది. విజ్ఞాన్ విద్యాలయం గ్రామంలో విద్యా, సాంస్కృతిక అభివృద్ధికి ఒక చిరునామాగా నిలిచింది.



## మడిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలి... రైతులకు ప్రజా ప్రతినిధుల సూచనలు

**జమ్మికుంట టౌన్ ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సంయుక్త గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మ్యా కమల్ల తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు నేరుగా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి సరైన గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

సర్పంచ్ తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రేడ్-ఏ రకానికి క్వింటాల్‌కు రూ.2,389 ధర లభిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులకు సౌకర్యాలు కల్పించామని, త్రాగునీరు సహా అన్ని అవసరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులకు బార్దాన్ సంచులు సమృద్ధిగా అందించాలని, కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అకస్మాత్తుగా వర్షాలు పడినపుడు రైతులకు టార్పాలిన్లు అందించాలన్నారు. మిల్లుల వద్ద తేమ సాకుతో కోతలు లేదా తరుగు విధించినట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని, అలాంటి సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి ఆదిత్య రాజు, వార్డు సభ్యులు పసరగుండ శ్రీనివాస్, సింగవేణ చంద్రమౌళి, తాళ్లపల్లి ఆంజనేయులు, ఐకెపి ప్రతినిధులు, సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## పుస్తకం ప్రగతికి మార్గం - శ్రీరంగాపూర్‌లో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

**వనపర్తి,ఏప్రిల్23(తెలంగాణ ముచ్చట్లు):**

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుడు కన్నయ్య స్వామి, పుస్తక పాఠకులు కూర్మన్న, కురుమూర్తి, కవి రాఘవాచారిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. పుస్తకం ప్రగతికి మార్గమని పేర్కొన్నారు. తల దించుకొని చదివితే సమాజంలో తల ఎత్తుకునేలా చేస్తుందని, పుస్తకాలు మనకు మంచి స్నేహితులని చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని గ్రంథాలయంలో పుస్తకాలు చదవాలని కోరారు. అలాగే బి ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణన్, మహాత్మా గాంధీ వంటి మహానుభావులు పుస్తక పఠనంతోనే ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, కూర్మన్న, కురుమూర్తి, శ్రీను, హరికృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ భవిష్యత్తును బలి చేయొద్దు

- నాలుగు జిల్లాల చెత్తను ఒకేచోట వేయడం అన్యాయం
- అంజిరెడ్డి హెచ్చరిక

**హుజురాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** హుజురాబాద్ మండలం సిరిసపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దాదాపు 125 ఎకరాల్లో నాలుగు జిల్లాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేయాలని యత్నించడం ప్రాంత భవిష్యత్తుకు ప్రమాదకరమని బీజేపీ శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి ఘాటుగా విమర్శించారు.

గురువారం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అంజిరెడ్డి డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు పనిచేయాల్సినప్పటికీ, ఇలాంటి నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోవడం సరికాదన్నారు.




"నాలుగు జిల్లాల చెత్తను ఒకేచోట వేస్తే అక్కడి ప్రజల పరిస్థితి ఏమవుతుంది? వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ఎలా బతుకుతారు?" అని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతాన్ని చెత్త యార్డుతో కలుషితం చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం భావ్యం కాదని, ప్రజలకు మేలు చేయకపోయినా పర్వాలేదు కానీ హాని కలిగించే చర్యలు మాత్రం చేపట్టకూడదని సూచించారు. గత నెలరోజులుగా స్థానిక ప్రజలు నిరసనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారేపల్లి కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్ మొలుగురి సుమలత, పంజాల మనోజ్, దామెర అనూష, తూర్పాటి లక్ష్మీదుర్గ, కొండ ప్రశాంతి, కందుల సర్పంచ్ ముప్పు మహేష్, సీనియర్ నాయకులు పైళ్ల వెంకటరెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారహక్కు చట్ట సాధన కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ధర్నా

**హుజురాబాద్ టౌన్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** సిర్సపల్లి పరిధిలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ "సమాచారహక్కు చట్ట సాధన కమిటీ" ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. కమిటీ నాయకుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. గ్రామాన్ని చెత్త మైదానంగా మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల జీవన హక్కులను కాపాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

తదుపరి తహసీల్దార్‌ను కలిసి డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లె సతీష్, బండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నర్సంపేట ఆర్టీసీ ఘటన ప్రభుత్వ వైఫల్యం.. బీసీ అజాది ఫెడరేషన్ ఆగ్రహం

- గాయపడిన డ్రైవర్‌కు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి... సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు హెచ్చరిక

**హుజురాబాద్ టౌన్ ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యం, యాజమాన్యం నిర్దాక్షిణ్య వైఖరికి ప్రతిబింబమని బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు నెలల తరబడి తమ సమస్యలను



పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం పూర్తిగా స్పందించకపోవడం దారుణమన్నారు.

శంకర్ గౌడ్ ప్రాణాలను పణంగా పెట్టే స్థాయికి చేరుకోవడం ప్రభుత్వ అమానుష వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా మానసికంగా కుంగదీసి ఇలాంటి పరిస్థితులకు నెట్టివేయడం ప్రభుత్వ బాధ్యత తప్పించుకోవడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాయపడిన డ్రైవర్‌కు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించి కనీసం రూ.50 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్చలకు రావాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జినుకల లక్ష్మణరావు, మధుసూదన్ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగా పద్మనాభునిపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

**సిద్దిపేట,ఏప్రిల్23,(తెలంగాణ ముచ్చట్లు):**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక గ్రామస్థులను ఆకట్టుకుంది.

కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి ప్రభుదాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గతంలో ఈ పాఠశాలలో సేవలందించిన పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ వేముల అరుణ, తిమ్మాపూర్ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, యువజన సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. గ్రామమంతా ఆనందోత్సాహాలతో కళకళలాడింది. కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున్, ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని స్థాయికి తీసుకెళ్లడం తన లక్ష్యమని తెలిపారు. ఆ లక్ష్య సాధనకు గ్రామ ప్రజలు, యువజన సంఘాల సహకారం అవసరమని పేర్కొన్నారు.




## ఇప్పల నరసింహపూర్ పల్లె దవాఖానపై ఆకస్మిక తనిఖీ

**హుజురాబాద్ టౌన్ ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** హుజురాబాద్ మండలం ఇప్పల నరసింహపూర్ పల్లె దవాఖానను గురువారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో డీహైడ్రేషన్ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

దవాఖానలో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన వారికి వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే షర్బత్, మజ్జిగ వంటి పానీయాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సూచించారు.

ఈ సందర్భంగా దవాఖానలో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, సేవల మెరుగుదలపై సూచనలు చేశారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


# మాట మారితే తప్పే: జగ్గారెడ్డి

- ద్వంద్వ వైఖరిపై విమర్శ
- హామీల అమలే ముఖ్యమని సూచన
- ప్రజా నమ్మకంపై ఆందోళన



**సంగారెడ్డి, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర రాజకీయాలపై జగ్గారెడ్డి స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరించడం ఏ పార్టీ చేసినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల్లో ఈ ధోరణి కనిపిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ ఇదే పరిస్థితి కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడం బాధ్యతారాహిత్యంగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం, డిమాండ్లు చేయడం సహజమని జగ్గారెడ్డి తెలిపారు. అయితే తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకపోవడం సరైంది కాదని చెప్పారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులని, నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో నమ్మకం కోల్పోతారని హెచ్చరించారు.

పాలనలో పారదర్శకత, నిబద్ధత అవసరమని ఆయన సూచించారు. పార్టీలు తాత్కాలిక లాభాల కోసం మాట మార్పులు చేయకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్పు రాజకీయ వ్యవస్థను బలహీనపరుస్తుందని జగ్గారెడ్డి వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవాలంటే హామీల అమలే కీలకమని ఆయన సూచించారు.

# లండన్‌లో మొక్కలు నాటిన గ్రీన్ ఇండియా బృందం

- పర్యావరణానికి కొత్త ఊపు
- గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు నేపథ్యంలో కార్యక్రమం
- సంతోష్ కుమార్‌తో కలిసి టాక్ సభ్యుల మొక్కల నాటకం
- పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కొనసాగిస్తామని హామీ



**లండన్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ లండన్‌లో మొక్కల నాటకం నిర్వహించడం గొప్ప అనుభూతినిచ్చిందని టాక్ ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు తెలిపారు. గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డును స్వీకరించడానికి లండన్‌కు వచ్చిన గ్రీన్ ఇండియా ఉద్యమ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ మరియు వారి సతీమణి రోహిణితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా టాక్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. ప్రకృతిని ప్రేమించడం, మొక్కలను నాటడాన్ని సామాజిక బాధ్యతగా మార్చిన సంతోష్ కుమార్ కృషి వల్లే ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించిందని సుప్రజ పులుసు పేర్కొన్నారు. ఈ అవార్డు దేశానికి గర్వకారణమని అన్నారు.

తెలంగాణ అసోసియేషన్ యునైటెడ్ కింగ్డమ్ సభ్యులు ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రీన్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారని, ఇకపై కూడా అదే స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణలో ముందుంటామని తెలిపారు. పర్యావరణ అవగాహన పెంపొందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.



# ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు వేగం

- 7.1 కి.మీ. మేర ప్రతిష్టాత్మక నిర్మాణం
- ₹941 కోట్లతో భారీ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది
- ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఎల్బీనగర్ నుండి హయత్‌నగర్ వరకు నిర్మించనున్న డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం కీలక సమీక్ష నిర్వహించింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై ప్రాజెక్టు పనుల స్థితిని పరిశీలించారు. సుమారు 7.1 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్న ఈ కారిడార్‌కు ₹941 కోట్ల అంచనా వ్యయం నిర్ణయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ₹200 కోట్లు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర రవాణా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు.

నాగపూర్ తర్వాత దేశంలోనే రెండో అతిపెద్ద డబుల్ డెక్కర్ కారిడార్‌గా ఇది నిలవనుంది. హైదరాబాద్-విజయవాడ రహదారిపై రోజువారీగా ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలను గణనీయంగా తగ్గించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ఎల్బీనగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో వాహన రద్దీ అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారిడార్ ద్వారా సుమారు 20 లక్షల మంది ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో నగర అభివృద్ధికి ఇది తోడ్పడనుంది.

ప్రాజెక్టు అనుమతుల కోసం త్వరలో కేంద్ర మంత్రిని కలిసి చర్చలు జరపనున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన పొందేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కారిడార్‌ను ప్రమాద రహిత మార్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో నిర్మాణం చేపట్టి ప్రజలకు నాణ్యమైన సౌకర్యం అందించనున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణం నగర ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారంగా మారనుంది. నగర రవాణా వ్యవస్థను ఆధునికీకరించే దిశగా ఇది కీలక

# తెలంగాణను ప్రపంచ ఇంజినీరింగ్ కేంద్రంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

నిలపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా తునికిబొల్లారం ప్రాంతంలోని పరిశ్రమల పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక లీన్ తయారీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కేంద్రం అత్యాధునిక సాంకేతికతతో నిర్మించబడినట్లు తెలిపారు. పరిశ్రమల రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టించేలా ఇది పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




సుమారు 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ కేంద్రం ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో కూడిన భాగాలను తయారు చేయనున్నారు. ముఖ్యంగా పరిశ్రమల మరియు శక్తి రంగానికి అవసరమైన కీలక భాగాల ఉత్పత్తి ఇక్కడ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా 230కి పైగా ఉన్నత నైపుణ్య ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా ఇది కీలక పాత్ర పోషించనుంది. తయారీ రంగంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, ఈ కొత్త తయారీ కేంద్రం ప్రారంభం తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి మరో కీలక మైలురాయిగా నిలిచింది. "తెలంగాణలో తయారీ" అనే భావనను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది ఒక బలమైన అడుగుగా భావిస్తున్నారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వ ప్రాధాన్యం

- లంక మల్లారం పర్యటనలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రోడ్డు పనులకు శంకుస్థాపన, బాలికల వసతి గృహ ప్రారంభం
- యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పరిధిలో బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, ఉప కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.

రూ.1 కోటి వ్యయంతో ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా నాణ్యమైన విద్య పొందేలా ప్రభుత్వ పాఠశాలలు, నివాస పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు.

ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్లతో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. వైద్య రంగంలో కూడా పేదలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు మాట్లాడుతూ పేదలకు మెరుగైన సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆశావాదాన్ని పెంచింది.

# భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా

- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- మంత్రుల నివాళులు, దీపప్రజ్వలనతో ప్రారంభం

**సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు**



హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "శ్రీ సాగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు - 2026" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, బీసీ సంఘ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బలమయాదేవి, బీసీ కార్పొరేషన్ నిర్వాహక అధికారి మల్లయ్య బత్తు, ఆలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సాగర సమాజానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సాగర సమాజానికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం డిమాండ్లతో కాకుండా ఫలితాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. భగీరథుడి ప్రయత్నాల మాదిరిగా కృషి చేస్తేనే విజయాన్ని సాధించగలమని చెప్పారు. సాగర సమాజ సమస్యలపై చర్చించేందుకు ప్రధాన కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో రాజకీయ భేదాలు లేకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కుల గణన నిర్వహించి, వివిధ వర్గాల జనాభా, ఆర్థిక పరిస్థితుల వివరాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించిన మంత్రి, యువత చదువులో ముందంజలో ఉండాలని సూచించారు. ఆర్థిక అభివృద్ధి కోసం ఉన్నత విద్య కీలకమని తెలిపారు. సాగర సమాజానికి రాజకీయంగా, పరిపాలనా పరంగా ప్రభుత్వం సంపూర్ణ

# మహిళా ఆగ్రహ యాత్రతో హైదరాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం

- వీధుల్లోకి వచ్చిన మహిళలు
- రాజకీయ పార్టీలపై తీవ్ర విమర్శలు
- నినాదాలతో మార్మోగిన నగర వీధులు
- పాల్గొన్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** మహిళా ఆగ్రహ యాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో మహిళలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. వివిధ వర్గాలకు చెందిన మహిళలు పాల్గొని తమ ఆవేదనను బహిరంగంగా వ్యక్తపరిచారు.

ఈ యాత్రలో మహిళలు రాజకీయ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. తమ సమస్యలను పట్టించుకోలేదని, నమ్మకాన్ని ద్రోహం చేశారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం మరింతగా పోరాడతామని స్పష్టం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ యాత్రలో నినాదాలతో వీధులు మార్మోగాయి. మహిళలు ఐక్యంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం విశేషంగా నిలిచింది.

ఈ నిరసన కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, మహిళల ఆవేదనకు ప్రతీకగా మారిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు. మహిళా శక్తి మేల్కొన్నదని, ఇకపై తమ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, మహిళలు కూడా అదే హక్కుతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. మహిళా ఆగ్రహ యాత్ర హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. మహిళల సమస్యలపై ప్రభుత్వం, రాజకీయ పార్టీలు స్పందించాలన్న డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది.







తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# యువతలో వ్యసనాల విపత్తు

- భవిష్యత్తుకు ముప్పు గంటలు
- మత్తు పదార్థాలు, మద్యపానం సులభ ప్రాప్తి
- డిజిటల్ వ్యసనాలతో క్షీణిస్తున్న మానసిక ఆరోగ్యం
- కుటుంబాలు, ప్రభుత్వం, సమాజం సమిష్టి బాధ్యత అవసరం

దేశంలో యువతలో వ్యసనాల పెరుగుదల భవిష్యత్తుకు పెద్ద ప్రమాదంగా మారుతోంది. ఒకప్పుడు అరుదుగా కనిపించిన ఈ సమస్య ఇప్పుడు ప్రతి పట్టణం, గ్రామంలోనూ స్పష్టంగా కనిపిస్తోంది. మత్తు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వంటి సంప్రదాయ వ్యసనాలతో పాటు డిజిటల్ వ్యసనాలు కూడా యువతను బలంగా ప్రభావితం చేస్తున్నాయి. చిన్న వయసులోనే ఈ అలవాట్లకు లోనవుతున్న యువత సంఖ్య పెరుగుతుండటం నిపుణులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రస్తుతం మత్తు పదార్థాలు సులభంగా అందుబాటులోకి రావడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. కొంతమంది యువకులు సరదాగా మొదలుపెట్టిన అలవాట్లు తరువాత తీవ్రమైన వ్యసనాలుగా మారుతున్నాయి. స్నేహితుల ప్రభావం, సమాజంలో చూపే ప్రదర్శన భావం, తప్పుడు ఆనందాల కోసం చేసే ప్రయత్నాలు యువతను ఈ దారిలోకి నెట్టుతున్నాయి. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో కూడా ఇలాంటి కార్యకలాపాలు పెరుగుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. ఇక డిజిటల్ ప్రపంచం యువత జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ ఆటలు, సామాజిక మాధ్యమాలు యువతను గంటల తరబడి ఆకర్షిస్తున్నాయి. దీనివల్ల నిద్రలేమి, ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. చదువుపై దృష్టి తగ్గిపోవడం, కుటుంబంతో సమయం గడపకపోవడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యసనాల ప్రభావం వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా కుటుంబాలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. పిల్లల ప్రవర్తనలో మార్పులు వచ్చినప్పటికీ తల్లిదండ్రులు సమయానికి గుర్తించలేకపోతున్నారు. కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక భారాలు పెరుగుతున్నాయి. కొంతమంది యువకులు తప్పు మార్గాల్లోకి వెళ్లే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి.ఆరోగ్యపరంగా ఈ వ్యసనాలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతున్నాయి. గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, మానసిక అస్వస్థతలు వంటి అనేక సమస్యలు యువతను వేధిస్తున్నాయి. దీర్ఘకాలంలో ఇది దేశానికి మానవ వనరుల నష్టంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. సమాజ అభివృద్ధికి కీలకమైన యువత ఈ విధంగా దెబ్బతినడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మత్తు పదార్థాల నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల స్థాయి నుంచి మార్గదర్శకత్వం ఇవ్వడం వంటి చర్యలు అత్యవసరం. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపడం, వారి ప్రవర్తనను గమనించడం, మంచి అలవాట్లకు ప్రోత్సహించడం కీలకం. సమాజం మొత్తం కలిసి ముందుకు వస్తేనే యువతను ఈ వ్యసనాల బారి నుంచి కాపాడగలుగుతాం.

# క్రీడా లోకంలో పండుగ వాతావరణం

- భారతరత్న మాస్టర్ బ్లాస్టర్ ప్రస్థానంపై ప్రత్యేక కథనం
- రికార్డుల రారాజుకు ప్రపంచవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ
- యువ క్రీడాకారులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచిన సచిన్



క్రికెట్ ప్రపంచంలో మకుటం లేని మహారాజు, కోట్లాది మంది భారతీయుల ఆరాధ్య దైవం సచిన్ రమేష్ టెండూల్కర్ పుట్టినరోజు వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరగనున్నాయి. కేవలం ఒక క్రీడాకారుడిగానే కాకుండా, భారతీయ క్రీడా స్ఫూర్తికి నిలువెత్తు రూపంగా నిలిచిన సచిన్ తన 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులను నెలకొల్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా ఆయన చరిత్ర సృష్టించారు. మైదానంలో ఆయన ఆడే స్ట్రెయిట్ డ్రైవ్ షాట్ నుండి ఆయన కనబరిచే క్రమశిక్షణ వరకు ప్రతి ఒక్కటి నేటి తరం క్రీడాకారులకు పాఠ్యపుస్తకంలా నిలుస్తుంది. ముంబైలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన సచిన్, తన పదహారేళ్ల ప్రాయంలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశారు. అప్పటి నుండి ఆయన వెనుదిరిగి చూడకుండా ప్రపంచ క్రికెట్‌ను శాసించారు. వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ సాధించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. సచిన్ ఆడుతున్నారంటే దేశమంతా స్తంభించిపోయే కాలం నుండి నేటి వరకు ఆయనకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది ఒక ఎమోషన్ అని నిరూపించిన వ్యక్తి సచిన్ టెండూల్కర్ అనడంలో అతిశయోక్తి లేదు.

టెండూల్కర్ సాధించిన విజయాలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సత్కరించింది. ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి క్రీడాకారుడు కూడా ఆయనే కావడం విశేషం. పద్మవిభూషణ్, రాజీవ్ గాంధీ ఖేల్ రత్న వంటి మరెన్నో పురస్కారాలు ఆయనను వరించాయి. కేవలం మైదానంలోనే కాకుండా, మైదానం బయట కూడా ఆయన తన హుందాతనాన్ని కాపాడుకుంటూ ఎంతో మందికి రోల్ మోడల్‌గా నిలిచారు. పరుగుల వరద పారించినా, అపజయాలు ఎదురైనా ఆయన కనబరిచిన నిలకడ అమోఘం.

సచిన్ పుట్టినరోజును పురస్కరించుకుని పలు క్రీడా సంఘాలు అభిమానులు రేపు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. క్రికెట్ అకాడమీల్లో వర్ధమాన క్రికెటర్ల మధ్య కేక్ కటింగ్ వేడుకలతో పాటు ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగాలను ప్రదర్శించనున్నారు. సోషల్ మీడియా వేదికగా ఇప్పటికే 'హ్యాపీ బర్త్ డే సచిన్' హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. ఆయన రిటైర్ అయ్యి ఇన్నేళ్లవుతున్నా, అభిమానుల గుండెల్లో ఆయన స్థానం సుస్థిరం. రేపు ఉదయం నుండే అభిమానులు ఆయన నివాసానికి, సోషల్ మీడియా అకౌంట్లకు శుభాకాంక్షల వెల్లువ కురిపించనున్నారు. భారత క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను ముద్దాడాలన్నది సచిన్ చిరకాల కోరిక, అది 2011లో నెరవేరినప్పుడు ఆయన ఆనందానికి అవధులు లేవు. ఆ విజయానికి సచిన్ అందించిన సహకారం మరువలేనిది. తన సుదీర్ఘ కెరీర్‌లో ఎందరో బౌలర్లను వణికించిన మాస్టర్ బ్లాస్టర్, తన ఆటతో దేశ కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. ఆయన సాధించిన 34,357 అంతర్జాతీయ పరుగులు ఇప్పటికీ ఒక చెక్కుచెదరని రికార్డుగా మిగిలిపోయాయి. క్రికెట్ చరిత్రలో ఆయన పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. సచిన్ కేవలం పరుగుల మెషిన్ మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప మానవతావాది కూడా. ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద పిల్లల చదువుకు, ఆరోగ్యానికి తనవంతు సహాయం అందిస్తున్నారు. క్రీడలతో పాటు సామాజిక బాధ్యతను కూడా నెరవేరుస్తూ సమాజానికి స్ఫూర్తినిస్తున్నారు. సచిన్ తన జీవితాన్ని క్రీడకే అంకితం చేసిన తీరు, దేశం పట్ల ఆయనకున్న భక్తి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని నింపుతుంది. ఆయన పుట్టినరోజు సందర్భంగా యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని పెద్దలు సూచిస్తున్నారు.

క్రికెట్ విశ్లేషకులు సచిన్ టెండూల్కర్‌ను టెక్నికల్లీ మోస్ట్ పర్ఫెక్ట్ బ్యాటర్ అని పిలుస్తారు. ఆయన ఆడిన ఇన్నింగ్స్‌లు నేటికీ కోచింగ్ క్యాంపుల్లో పాఠాలుగా వివరిస్తుంటారు. ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ కూడా సచిన్ ఆట తీరు తన ఆటను గుర్తుకు తెస్తుందని కొనియాడటం ఆయన గొప్పతనానికి నిదర్శనం. మైదానంలో ఆయన చూపించే ఏకాగ్రత, పట్టుదల అసమాన్యం. ఎన్నో గాయాలు ఇబ్బంది పెట్టినా, విమర్శలు వచ్చినా వాటన్నింటినీ తన బ్యాట్‌తోనే సమాధానమిచ్చి మౌనంగా సాగిపోయారు.

సచిన్ టెండూల్కర్ రేపు మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన మరిన్ని ఏళ్ల పాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుందాం. ఆయన అందించిన స్ఫూర్తితో భారత క్రీడారంగం మరింత ముందుకు సాగాలని ఆశిద్దాం. క్రికెట్ ఉన్నంత కాలం సచిన్ పేరు వినబడుతూనే ఉంటుంది. ఆ లెజెండ్ పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకోవడం ప్రతి క్రికెట్ ప్రేమికుడికి ఒక పండుగ. హ్యాపీ బర్త్ డే టు ది గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ రమేష్ టెండూల్కర్!

# రాజకీయ ర్యాలీలు - సామాన్యుడి పాట్లు

- ముంబయి ఘటనపై ప్రత్యేక విశ్లేషణ
- ముంబయిలో ట్రాఫిక్ దిగ్బంధం చేసిన రాజకీయ ప్రదర్శన
- మంత్రిని నిలదీసిన మహిళా వాహనదారుడి ధైర్యం
- ర్యాలీల నిర్వహణపై పోలీసు నిబంధనల ఉల్లంఘన





ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు, ర్యాలీలు నిర్వహించే హక్కు ఏ రాజకీయ పార్టీకైనా ఉంటుంది. కానీ ఆ హక్కు సామాన్య పౌరుడి ప్రాథమిక స్వేచ్ఛకు భంగం కలిగించినప్పుడు అది తీవ్ర చర్చనీయాంశంగా మారుతుంది. తాజాగా ముంబయిలోని వర్లీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'నారీ శక్తి వందన్ అభియాన్' ర్యాలీ ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో కిలోమీటర్ల మేర రహదారులు స్తంభించిపోవడం, గంటల తరబడి వాహనదారులు నడిరోడ్డుపై చిక్కుకుపోవడం నాగరిక సమాజంలో ఆమోదయోగ్యం కాని విషయం. ఈ ఘటనలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పోలీసులు నిర్వాహకులపై కేసు నమోదు చేయడం రాజకీయ పార్టీల బాధ్యతారాహిత్యాన్ని ఎత్తి చూపుతోంది.

ఈ వివాదంలో ఒక సామాన్య మహిళ మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్‌ను నేరుగా నిలదీసిన తీరు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. తన బిడ్డను పాఠశాల నుండి తీసుకురావడానికి వెళ్తున్న సదరు మహిళ, ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని పడిన ఇబ్బందిని మంత్రి ఎదుట నిర్భయంగా వెళ్లగక్కారు. "ఇక్కడి నుండి వెళ్లిపోండి, రోడ్ల మీద ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు?" అని ఆమె ప్రశ్నించడం పాలకుల పట్ల ప్రజల్లో పేరుకుపోతున్న అసహనానికి సంకేతం. రాజకీయ సభలు, ప్రదర్శనలు బహిరంగ మైదానాల్లో నిర్వహించాలే తప్ప, రద్దీగా ఉండే ప్రధాన రహదారులను స్తంభింపజేస్తూ సామాన్యులను ఇబ్బంది పెట్టడం ఏ రకమైన శక్తి ప్రదర్శన అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మంత్రి గిరీష్ మహాజన్ ఈ ఘటనపై స్పందిస్తూ, భారీగా జనం తరలివచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్యలు రావడం సహజమని సరిపెట్టుకునే ప్రయత్నం చేశారు. సదరు మహిళ ఆవేశంలో బాటిల్ విసిరిందని, ఆమె వాడిన భాష సరిగా లేదని ఆయన ఆరోపించినప్పటికీ, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న పౌరుడి మానసిక స్థితిని పాలకులు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. 15 నుండి 20 వేల మంది మహిళలతో ర్యాలీ నిర్వహిస్తున్నప్పుడు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం అధికారుల వైఫల్యమే అవుతుంది. పది నిమిషాల్లో ఖాళీ అవుతుందని చెప్పినా, ప్రాథమిక అవసరాల కోసం రోడ్డుపై ఉన్న సామాన్యులకు అది సుదీర్ఘ నిరీక్షణగానే కనిపిస్తుంది.

ఈ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. ప్రతిపక్ష పార్టీలు ఈ వీడియోను అస్త్రంగా చేసుకుని అధికార పార్టీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సామాన్యుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆరోపిస్తున్నాయి. అయితే, ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన సమస్య కాదు, అన్ని రాజకీయ పార్టీలు తమ బలాన్ని నిరూపించుకోవడానికి రోడ్లపైకి రావడం ఒక పరిపాటిగా మారింది. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పే నాయకులు, అదే ప్రజల ప్రయాణాలకు ఆటంకం కలిగించడం విడ్డూరంగా ఉంది. రాజకీయ లబ్ధి కోసం ప్రజల సమయాన్ని, సహనాన్ని బలి చేయడం ఏమాత్రం సమంజసం కాదు.

ముంబయి లాంటి మహానగరాల్లో రవాణా వ్యవస్థ చాలా సున్నితమైనది. వర్లీ వంటి కీలక ప్రాంతాల్లో ఒక్క అర గంట ట్రాఫిక్ నిలిచిపోయినా దాని ప్రభావం నగరం మొత్తంపై పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ర్యాలీలకు అనుమతులు ఇచ్చే విషయంలో కఠినంగా ఉండాలి. రోడ్ల మీద కాకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించుకునేలా కొత్త నిబంధనలు తీసుకురావాలి. సామాన్యుడి గొంతును మంత్రి వద్ద వినిపించిన ఆ మహిళా వాహనదారుడి ఘటన నుండి రాజకీయ పార్టీలు గుణపాఠం నేర్చుకోవాలి. ప్రజల మద్దతు వారి మనసులను గెలవడం ద్వారా వస్తుంది తప్ప, రోడ్లను దిగ్బంధించడం ద్వారా కాదని గుర్తించాలి.

రాజకీయ పార్టీల శక్తి ప్రదర్శనలు సామాన్యుల పాలిట శాపంగా మారకూడదు. పండుగలు, జాతరలు జరిగినప్పుడు కూడా లేని ఇబ్బందులు రాజకీయ ర్యాలీల వల్ల కలగడం వెనుక ప్రణాళికా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అత్యవసర సేవలైన అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలు ఇలాంటి ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకుంటే జరిగే ప్రాణనష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశ్నార్థకం. కేవలం ఓట్ల వేటలో పడి పౌర సౌకర్యాలను విస్మరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రతి చిన్న కార్యక్రమానికి రహదారులను వేదికగా మార్చుకోవడం వల్ల ఉత్పాదక సమయం వృథా కావడమే కాకుండా ఇంధన వినియోగం కూడా పెరుగుతోంది. పోలీస్ యంత్రాంగం రాజకీయ నాయకుల తాబేదార్లుగా వ్యవహరించకుండా ప్రజల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అనుమతులు మంజూరు చేసేటప్పుడు సదరు మార్గంలో ట్రాఫిక్ తీవ్రతను ముందే అంచనా వేయాలి. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, భవిష్యత్తులో అటువంటి ర్యాలీలకు అనుమతులు నిరాకరించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. ముంబయి నగర పౌర సంఘాలు కూడా ఈ విషయంలో గొంతు విప్పడం శుభపరిణామం. సామాన్యుడికి ఉన్న స్వేచ్ఛా హక్కును ఏ పార్టీ కూడా కాలరాయకూడదు. ఈ ఘటన నేపథ్యంలో ముంబయి పోలీస్ కమిషనరేట్ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. నిజానికి రాజకీయ నాయకులు ప్రజల మధ్యకు వెళ్లడం మంచిదే కానీ, అది ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా ఉండాలి. టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో సోషల్ మీడియా, వర్చువల్ మీటింగ్స్ ద్వారా కూడా సందేశాలను పంపవచ్చు. భారీ ర్యాలీల వల్ల కలిగే ప్రయోజనం కంటే కలిగే నష్టం ఎక్కువని పార్టీలు గ్రహించాలి. నగరాల్లోని ప్రధాన చౌరస్తాలను సభా వేదికలుగా మార్చడం వల్ల వ్యాపార లావాదేవీలు కూడా దెబ్బతింటున్నాయి. సామాన్య పౌరుడు పన్నులు చెల్లిస్తున్నది సురక్షితమైన, వేగవంతమైన రవాణా కోసమే తప్ప, రాజకీయ ప్రదర్శనల కోసం గంటల తరబడి వేచి చూడటానికి కాదు. పాలకులకు ప్రజా సమస్యలు తెలియజేయడానికి ఇదొక హెచ్చరిక లాంటిది.సదరు మహిళ మంత్రిని నిలదీసిన వీడియో వైరల్ కావడంతో సమాజంలో ఒక కొత్త రకమైన చైతన్యం కనిపిస్తోంది. భయం విడనాడి హక్కుల కోసం పోరాడే తత్వం పెరగాలి. ప్రతిపక్షాలు కూడా దీన్ని రాజకీయం చేయడమే కాకుండా, తాము అధికారంలో ఉన్నప్పుడు లేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి పనులు చేయబోమని హామీ ఇవ్వాలి. రాజకీయ సంస్కృతిలో మార్పు రానంత కాలం ఇలాంటి ఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయి. చట్టం ముందు అందరూ సమానమే అని పోలీసులు ఈ కేసులో నిరూపించాల్సిన అవసరం ఉంది. రాజకీయ పలుకుబడితో కేసులను నీరుగార్చకుండా పారదర్శకమైన విచారణ జరిపించాలి. ముంబయి ఘటన ఒక పాఠం కావాలి. రోడ్లు వాహనాల రాకపోకలకు ఉద్దేశించినవి తప్ప రాజకీయ క్రీడలకు కాదని గుర్తించాలి. పౌరుల సమయానికి విలువ ఇవ్వని నాయకులు వారి విశ్వాసాన్ని గెలవలేరు. అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు కాదు, క్రమశిక్షణతో కూడిన పాలన అని పాలకులు గుర్తుంచుకోవాలి. భవిష్యత్తులోనైనా ఇలాంటి ర్యాలీల వల్ల సామాన్యులు ఇబ్బంది పడకుండా ఉండేలా పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ఆ మహిళ ధైర్యం మరెంతో మందికి స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం.

# నాన్‌వెజ్‌లో అల్లం వెల్లుల్లి ప్రాముఖ్యత



**డెస్క్, ఏప్రిల్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** నాన్‌వెజ్ వంటల్లో అల్లం, వెల్లుల్లి వాడకం అనేది చాలా సాధారణం అయినప్పటికీ, వాటి ప్రాముఖ్యతను చాలా మంది పూర్తిగా అర్థం చేసుకోరు. చాలా మందికి ఇవి కేవలం రుచిని పెంచేందుకు మాత్రమే వాడుతున్నామనే భావన ఉంటుంది. అయితే వంట నిపుణుల ప్రకారం, అల్లం మరియు వెల్లుల్లి వాడకం వెనుక అనేక శాస్త్రీయ మరియు ఆరోగ్యపరమైన కారణాలు ఉన్నాయి. మాంసాహార వంటకాల్లో ప్రత్యేకమైన రుచిని అందించడమే కాకుండా వంట నాణ్యతను కూడా మెరుగుపరచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. మాంసంలో సహజంగా ఉండే పచ్చి వాసన చాలా మందికి ఇబ్బందికరంగా ఉంటుంది. ముఖ్యంగా చికెన్, మటన్ వంటి పదార్థాల్లో ఈ వాసన ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పచ్చి వాసనను తగ్గించడంలో అల్లం, వెల్లుల్లి అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. వీటిలో ఉండే సహజ సుగంధ గుణాలు మాంసంలోని వాసనను తగ్గించడమే కాకుండా వంటకు మంచి సువాసనను ఇస్తాయి. అందుకే వంట ప్రారంభంలోనే అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను ఉపయోగించడం లేదా మాంసాన్ని ముందుగానే మెరినేట్ చేయడం అనేది సాధారణ పద్ధతిగా మారింది. అంతేకాకుండా మాంసాహారం జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. ఈ సందర్భంలో అల్లం, వెల్లుల్లి జీర్ణక్రియను సులభతరం చేయడంలో సహాయపడతాయి. అల్లం కడుపు పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తే, వెల్లుల్లి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. దీంతో మాంసాహారం తిన్న తర్వాత కలిగే భారాన్ని తగ్గించవచ్చు. ఈ కారణాల వల్లనే సంప్రదాయ వంటల్లో అల్లం, వెల్లుల్లి తప్పనిసరిగా వాడుతున్నారు. మొత్తంగా చూస్తే నాన్‌వెజ్ వంటల్లో అల్లం, వెల్లుల్లి వాడకం కేవలం రుచికోసం మాత్రమే కాకుండా పచ్చి వాసన తగ్గించడం, జీర్ణక్రియ మెరుగుపరచడం, ఆరోగ్యానికి మేలు చేయడం వంటి పలు ప్రయోజనాల కోసం కూడా జరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సరైన మోతాదులో వీటిని వాడటం ద్వారా వంటకు రుచి, ఆరోగ్యానికి రక్షణ రెండూ పొందవచ్చని సూచిస్తున్నారు.



# నత్తి (మాటలు అడ్డంగా రావడం) – ఎందుకు వస్తుంది? ఎలా తగ్గించాలి?

- చిన్న వయసులోనే గుర్తించడం కీలకం
- మానసిక ఒత్తిడి, వాతావరణ ప్రభావం ఎక్కువ
- తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యము

**డెస్క్, ఏప్రిల్ 22 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):** ఇటీవలి కాలంలో పిల్లల్లో నత్తి సమస్య పెరుగుతున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు. మాటలు మాట్లాడేటప్పుడు అక్షరాలు అడ్డంగా రావడం, ఒకే పదాన్ని మళ్లీ మళ్లీ పలకడం, మాట్లాడే సమయంలో ఆగిపోవడం వంటి లక్షణాలు నత్తికి సంకేతాలు. ముఖ్యంగా 2 నుంచి 6 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఈ దశలో పిల్లల మాటల అభివృద్ధి వేగంగా జరుగుతుండటం వల్ల మెదడు మరియు మాటల వ్యవస్థ మధ్య సమన్వయం పూర్తిగా ఏర్పడకపోవడం నత్తికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. నత్తి సమస్యకు జన్యుపరమైన కారణాలు కూడా ఒక భాగంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఉంటే పిల్లల్లో కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అదనంగా మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన వంటి భావోద్వేగాలు కూడా ఈ సమస్యను పెంచుతాయి. కొత్త పాఠశాల, కొత్త పరిసరాలు, ఇతరులతో పోల్చడం వంటి పరిస్థితులు పిల్లలపై ఒత్తిడిని పెంచి నత్తిని మరింత తీవ్రం చేసే ప్రమాదం ఉంది. తల్లిదండ్రుల ప్రవర్తన కూడా ఈ సమస్యలో కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలు మాట్లాడేటప్పుడు వారిని తొందరపెట్టడం, తప్పులు చూపిస్తూ మందలించడం, ఇతర పిల్లలతో పోల్చడం వంటి చర్యలు వారి ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. దీనివల్ల వారు మాట్లాడటానికి భయపడుతూ నత్తి మరింత పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే మొబైల్ ఫోన్లు, టెలివిజన్ వినియోగం అధికంగా ఉండటం వల్ల పిల్లల మాటల అభివృద్ధి ఆలస్యమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నత్తిని తగ్గించడానికి సరైన మార్గదర్శకత్వం అవసరం. పిల్లలతో నెమ్మదిగా, స్పష్టంగా మాట్లాడడం, వారిని ప్రోత్సహించడం, తప్పులు చేసినా మందలించకుండా సహనం చూపడం అత్యంత అవసరం. ఇంట్లో ప్రశాంత వాతావరణం కల్పించడం ద్వారా పిల్లలు భయం లేకుండా మాట్లాడేలా చేయాలి. అవసరమైతే స్పీచ్ థెరపీ తీసుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. నత్తి చాలా సందర్భాల్లో తాత్కాలిక సమస్యగానే ఉండే అవకాశం ఉన్నప్పటికీ, దీన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే సరైన జాగ్రత్తలు తీసుకుంటే పిల్లల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# రాత్రి అన్నం తినడం మంచిదేనా?

- ఆరోగ్యంపై ప్రభావం ఏమిటి? నిపుణుల సూచనలు ఇవే
- రాత్రి ఆహారం పరిమాణం కీలకం
- ఎక్కువగా తింటే సమస్యలు పెరిగే అవకాశం
- సరైన విధంగా తీసుకుంటే హాని లేదు

**డెస్క్, ఏప్రిల్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** చాలా మంది రాత్రి అన్నం తినడం మంచిదా కాదా అనే సందేహంలో ఉంటారు. సాధారణంగా అన్నం మన ప్రధాన ఆహారం కావడంతో రాత్రి కూడా తింటారు. నిపుణుల ప్రకారం రాత్రి అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే ఎలా తింటున్నామనే విషయం చాలా ముఖ్యమని చెబుతున్నారు. మితంగా, తేలికగా తీసుకుంటే రాత్రి అన్నం తినడం వల్ల పెద్దగా హాని ఉండదు. రాత్రి సమయంలో శరీర చలనం తక్కువగా ఉండటంతో ఎక్కువగా అన్నం తింటే జీర్ణం ఆలస్యంగా జరుగుతుంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్కువ నూనె, మసాలా ఉన్న కూరలతో అన్నం తింటే సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే మధుమేహం ఉన్నవారు రాత్రి అన్నం పరిమితంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే సరైన విధంగా తీసుకుంటే రాత్రి అన్నం కూడా ఆరోగ్యకరంగా ఉంటుంది. చిన్న పరిమాణంలో అన్నం, ఎక్కువగా కూరగాయలు, పప్పులతో కలిపి తింటే జీర్ణం సులభంగా జరుగుతుంది. బ్రౌన్ రైస్ లేదా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న అన్నం వాడటం మరింత మంచిదని నిపుణులు చెబుతున్నారు. రాత్రి భోజనం నిద్రకు కనీసం 2 నుంచి 3 గంటల ముందు తీసుకోవడం అవసరం. మొత్తంగా రాత్రి అన్నం తినడం పూర్తిగా తప్పు కాదు. కానీ పరిమాణం, సమయం, వంట విధానం చాలా ముఖ్యం. తక్కువగా, తేలికగా, సమయానికి తీసుకుంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉండదు. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో ఏ కాఫీ తాగాలి? – చల్లగా, ఆరోగ్యంగా ఉండే సరైన ఎంపికలు ఇవే

- చల్లని కాఫీతో శరీరానికి శాంతి
- అధిక కాఫీ తీసుకుంటే జాగ్రత్తలు అవసరం
- సరైన ఎంపికతో వేసవిని ఆస్వాదించండి

**డెస్క్, ఏప్రిల్ 22 (తెలంగాణ ముచ్చట్లు):** వేసవికాలంలో శరీరానికి చల్లదనం ఇవ్వడం అత్యంత ముఖ్యమవుతుంది. ఈ సమయంలో వేడి కాఫీ కంటే చల్లని కాఫీ పానీయాలు ఎక్కువగా ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా ఐస్ కాఫీ, కోల్డ్ కాఫీ వంటి పానీయాలు వేడి నుంచి తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తాయి. కాఫీ ప్రియులు వేసవిలో కూడా తమ అలవాటును కొనసాగించాలనుకుంటే చల్లని రూపాల్లో తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. వేసవిలో తీసుకోవడానికి అనుకూలమైన కాఫీలలో కోల్డ్ కాఫీ, ఐస్ బ్లాక్ కాఫీ, కోల్డ్ బ్రూ కాఫీ ముఖ్యమైనవి. కోల్డ్ బ్రూ కాఫీ తక్కువ ఆమ్లత్వం కలిగి ఉండటం వల్ల కడుపుకు తేలికగా ఉంటుంది. అలాగే తక్కువ చక్కెరతో, తక్కువ పాలతో తయారుచేసిన ఐస్ కాఫీ ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది. అధిక క్రీమ్, చక్కెర కలిపిన కాఫీలు మాత్రం శరీరానికి భారంగా మారే అవకాశం ఉంది. అయితే వేసవిలో కాఫీని అధికంగా తీసుకోవడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాఫీలో ఉండే కాఫీన్ శరీరంలో నీటి లోపాన్ని పెంచే ప్రమాదం ఉంది. దీనివల్ల డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, నిద్రలేమి ఉన్నవారు కాఫీని పరిమితంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. వేసవిలో కాఫీ తాగేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు మాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా నీరు తాగడం, తక్కువ చక్కెరతో కాఫీ తయారు చేయడం మంచిది. అలాగే మధ్యాహ్నం తర్వాత కాఫీ తీసుకోవడం తగ్గిస్తే నిద్రకు అంతరాయం కలగదు. సరైన విధంగా కాఫీని తీసుకుంటే వేసవిలో కూడా ఆరోగ్యంగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# 'జైలర్ 2'పై భారీ అంచనాలు.. రజనీకాంత్ 173వ చిత్రానికి దర్శకుడు ఎవరు?

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2'పై అంచనాలు రోజురోజుకీ తారాస్థాయికి చేరుకుంటున్నాయి. గతంలో విడుదలైన 'జైలర్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ ఫ్రాంచైజీకి అపారమైన క్రేజ్ ఏర్పడింది. అదే ఉత్సాహంతో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తుండగా, సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 'జైలర్ 2'ను మొదటి భాగాన్ని మించిపోయే స్థాయిలో యాక్షన్, ఎమోషన్, స్టైల్ కలగలిపి రూపొందించేందుకు మేకర్స్ భారీ ప్రణాళికలు రచిస్తున్నారు.
ఇక ఈ సినిమా తర్వాత రజనీకాంత్ చేయబోయే 173వ ప్రాజెక్ట్‌పై కూడా సినీ వర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా కమల్ హాసన్ నిర్మాణంలో రూపొందనున్న భారీ యాక్షన్ డ్రామాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు తొలుత దర్శకుడిగా సుందర్ సిను ఎంపిక చేసినప్పటికీ, ఆయన వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటించడం ఇండస్ట్రీలో సంచలనం రేపింది.
దీంతో రజనీకాంత్ తదుపరి చిత్రానికి దర్శకుడు ఎవరు అన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో యువ దర్శకుడు శిబి చక్రవర్తి పేరు బలంగా వినిపించింది. అతని దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమవుతుందని, ఇప్పటికే ప్రీప్రొడక్షన్ పనులు మొదలయ్యాయని వార్తలు వచ్చాయి. అంతేకాదు, రజనీకాంత్ కోసం 80కి పైగా వేర్వేరు గెటప్స్ సిద్ధం చేస్తున్నారని కూడా ప్రచారం జరిగింది.
అయితే ఈ వార్తల మధ్య మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. 'డ్రాగన్' ఫేమ్ దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారని టాక్ వినిపించింది. దీంతో అసలు దర్శకుడు ఎవరు అన్న అంశంపై మరింత గందరగోళం నెలకొంది. కానీ తాజా సమాచారం ప్రకారం, చివరికి శిబి చక్రవర్తినే దర్శకుడిగా ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.
ఇక కథ విషయానికి వస్తే, ఈ సినిమా పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా, కొత్త తరహా కథనంతో రూపొందించాలనే ఆలోచనలో చిత్ర బృందం ఉందని సమాచారం. ఇటీవల హిట్ అయిన మాస్ ఫార్ములాలను ఆధారంగా తీసుకుని, రజనీకాంత్ స్టైల్‌కు తగ్గట్టుగా పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను హైలైట్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.
అయితే ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోవడంతో అభిమానుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్శకుడు ఎవరు? షూటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది? నటీనటులు ఎవరు? వంటి ప్రశ్నలకు సమాధానాలు కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.
మరోవైపు, రజనీకాంత్ సినిమాలంటే ఎప్పటిలాగే భారీ అంచనాలు ఉండటం సహజం. అలాంటి సమయంలో ఒకే ప్రాజెక్ట్ చుట్టూ ఇన్ని మార్పులు చోటుచేసుకోవడం అభిమానుల్లో ఆసక్తితో పాటు సందేహాలను కూడా పెంచుతోంది. మొత్తానికి 'జైలర్ 2'తో పాటు 173వ చిత్రం కూడా రజనీకాంత్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందా? లేదా అన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# ప్రపంచ వేదికపై 'వారణాసి'..

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్‌వరల్డ్ చిత్రం 'వారణాసి' అంతర్జాతీయ వేదికపై తన మొదటి అడుగు వేయబోతోంది. మెక్సికోలో ఏప్రిల్ 24న జరగనున్న ఈవెంట్‌లో ఈ చిత్రానికి ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం విశేషం.
ఈ కార్యక్రమంలో సినిమా నుంచి ఎక్స్‌క్లూజివ్ 'బిహైండ్ ది సీన్స్' వీడియోలను ప్రదర్శించడంతో పాటు, సినిమా రూపకల్పన, మేకింగ్‌కు సంబంధించిన ఆసక్తికర విశేషాలను చిత్ర బృందం అక్కడి ప్రేక్షకులతో పంచుకోనుంది. ఈ వేడుకలో దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొనే అవకాశమున్నట్లు సమాచారం.
ఈ భారీ అంతర్జాతీయ ఈవెంట్‌లో పాల్గొనడం ద్వారా 'వారణాసి' సినిమా గ్లోబల్ ప్రమోషన్స్‌ను అధికారికంగా ప్రారంభించినట్లే భావిస్తున్నారు. ప్రెజెంటేషన్ అనంతరం చిత్ర బృందం ప్రత్యక్షంగా ప్రేక్షకులతో ఇంటరాక్ట్ అవ్వడం ఈ ప్యానెల్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. భారతీయ సంస్కృతి, పురాణాలను గ్లోబల్ స్థాయిలో కొత్త కోణంలో పరిచయం చేయనున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ గ్రాండియర్, కథలో ఉన్న వైవిధ్యం, అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో 'వారణాసి' ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మొత్తానికి మెక్సికో వేదికగా 'వారణాసి' గ్లోబల్ జర్నీ ప్రారంభం కావడం, భారతీయ సినిమాకు మరో ప్రతిష్టాత్మక మైలురాయిగా మారనుంది.

# మళ్లీ ఫుల్ స్వింగ్‌లోకి సాయి ధరమ్ తేజ్..



మెగా హీరో సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ విజయానంతరం తీసుకున్న విరామానికి ముగింపు పలుకుతూ మళ్లీ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. బైక్ ప్రమాదం తర్వాత ఆరోగ్యం పూర్తిగా కోలుకోవడంపై దృష్టి పెట్టిన తేజ్, ఇప్పుడు తిరిగి తన పూర్తి ఫిట్‌నెస్‌తో సినిమాల్లో బిజీ అవుతున్నాడు.
ప్రస్తుతం తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'సంబరాల ఏటి గట్టు' చిత్ర షూటింగ్‌లో నిమగ్నమై ఉన్నాడు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తేజ్, కథ నుంచి పాత్ర వరకు ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఈ చిత్రానికి గాను ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.
ఈ సినిమా విడుదల తర్వాతే తన తదుపరి ప్రాజెక్టులను ప్రారంభించాలని తేజ్ వ్యూహాత్మకంగా నిర్ణయించుకున్నాడు. దీంతో 'సంబరాల ఏటి గట్టు' ఆయన కెరీర్‌లో కీలక మలుపు కావొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
ఇక అభిమానులకు మరింత ఉత్సాహాన్నిచ్చే విషయం ఏమిటంటే, తేజ్ చేతిలో ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులు లైన్లో ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు మరో దర్శకుడు సందీప్‌తో కొత్త సినిమాలు చేయనున్నట్లు సమాచారం. వీటితో పాటు మరికొన్ని ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నాయని టాలీవుడ్ టాక్.
'సంబరాల ఏటి గట్టు' విడుదలైన వెంటనే ఈ కొత్త సినిమాలపై అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా తేజ్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అవుతున్నాడని స్పష్టమవుతోంది. మూడేళ్లుగా తన కొత్త సినిమాల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది గుడ్ న్యూస్‌గా మారింది. 'విరూపాక్ష'తో వచ్చిన విజయోత్సాహాన్ని కొనసాగిస్తూ, 'సంబరాల ఏటి గట్టు'తో మరింత పెద్ద హిట్ అందుకుంటే, సాయి ధరమ్ తేజ్ కెరీర్ మరోసారి పీక్‌కు చేరే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



## "నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి!" - గీతా మాధురి సంచలన కామెంట్స్..

తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతో పాటు టీవీ షోలు, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను అలరిస్తున్న ఆమె... తాజాగా చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి.
ఇటీవల గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గీతామాధురి కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.
ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ... "నేను ఎప్పుడైనా కాఫీ షాప్‌కి వెళ్తే, ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మందిని చూశాను" అంటూ సరదాగా చెప్పుకొచ్చారు. అయితే వెంటనే చేసిన మరో వ్యాఖ్య మాత్రం సంచలనంగా మారింది. "నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి" అని చెప్పడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది.
ఈ వ్యాఖ్యలతో గీతామాధురి చూసిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అన్న ప్రశ్నలు నెటిజన్లలో ఉత్కంఠ రేపుతున్నాయి. పూర్తి ఇంటర్వ్యూ విడుదలైతే మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉందని అభిమానులు ఎదురుచూస్తున్నారు.
ఇక గీతామాధురి వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే... నటుడు నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు తన కెరీర్‌ను సమర్థవంతంగా కొనసాగిస్తున్నారు. పాటలు, టీవీ షోలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్నారు.
సాధారణంగా నవ్వుతూ, సరదాగా ఉండే గీతామాధురి... ఈసారి చేసిన వ్యాఖ్యలు మాత్రం పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తుండటంతో, పూర్తి ఇంటర్వ్యూ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నౌవారీ చీరలో మెరిసిన జెనీలియా..



మరాఠీ సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలిచింది నటి జెనీలియా దేశ్‌ముఖ్. తన భర్త రితేష్ దేశ్‌ముఖ్ ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా శివాజీ' ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో ఆమె ధరించిన పింక్ నౌవారీ చీర అందరి దృష్టిని ఆకర్షించింది. భారతీయ సంప్రదాయం, చేనేత వైభవాన్ని ప్రతిబింబించే ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
ఈ వేడుకలో జెనీలియా పూర్తిగా మహారాష్ట్ర సంప్రదాయ శైలిని ఎంచుకోవడం విశేషం. సంస్కృతిని మించిన ఫ్యాషన్ స్టేట్‌మెంట్ మరొకటి లేదని నిరూపిస్తూ, ఆమె నౌవారీ చీరలో హుందాతనంతో మెరిసిపోయింది. ఈ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందిస్తూ... "నా మూలాలను ప్రతిబింబించే నౌవారీ చీరను ధరించడం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది" అని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సందర్భం కోసం 'రైరీ బై శ్రేయా దేశ్‌ముఖ్' రూపొందించిన సాఫ్ట్ పింక్ కలర్ నౌవారీ చీరను జెనీలియా ఎంచుకున్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన 'హిమ్రూ' నేతతో, అహింసా సిల్క్ ఫ్యాబ్రిక్‌తో తయారైన ఈ చీర ఆమెకు రాజసాన్ని తెచ్చిపెట్టింది. పింక్ దుపట్టా, బంగారు ఎంబ్రాయిడరీ కలయిక ఆమె లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చింది.
అభరణాల విషయంలో కూడా ఆమె సంప్రదాయాన్ని పాటించారు. మరాఠీ స్టైల్ 'నాథ్' ముక్కుపుడక, ఆకుపచ్చ చంద్రకోర్ బిందీ, భారీ నెక్లెస్‌లు, గాజులు ధరించి అసలైన మరాఠీ ఇల్లాలిలా కనిపించారు. క్లాసిక్ బన్ హెయిర్ స్టైల్, పూల అలంకరణ ఆమె అందాన్ని మరింత మెరుగుపరిచాయి. ఇక 'రాజా శివాజీ' చిత్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రలో రితేష్ దేశ్‌ముఖ్ నటిస్తుండగా, జెనీలియా ఆయన భార్య 'సాయిబాయి' పాత్రను పోషిస్తున్నారు. ట్రైలర్‌లో కనిపించిన యుద్ధ సన్నివేశాలు, స్వరాజ్య పోరాటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.
మొత్తానికి జెనీలియా సంప్రదాయ వేషధారణతో మరోసారి ఫ్యాషన్‌కు కొత్త అర్థం చెప్పడమే కాకుండా, భారతీయ చేనేత గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in